# అనుబంధం D - ఆకస్మిక ప్రణాళికలు

ఆకస్మిక ప్రణాళిక యొక్క ఉద్దేశ్యం ఏమిటంటే, ప్రజలకు సేవ చేయకుండా మరియు/లేదా ఎన్నికలు నిర్వహించకుండా ఆ శాఖను నిరోధించే అత్యవసర లేదా ఇతర సంఘటనలు జరిగినప్పుడు ఎన్నికల సమయంలో చేసే ప్రక్రియలను ఏర్పాటు చేయడం. అత్యవసర పరిస్థితుల్లో, గవర్నర్ మాత్రమే ఎన్నికలు నిర్వహించడానికి ఈ విభాగం యొక్క విధిని నిలిపివేయవచ్చు.[1]

ఈ ప్రణాళికలు సెక్రటరీ ఆఫ్ స్టేట్స్ (SOS) అత్యవసర ప్రణాళికతో కలిపి ఉపయోగించబడతాయి.

అత్యవసర పరిస్థితులలో దాని ప్రతిస్పందనలను అత్యవసర పరిస్థితి ద్వారా సృష్టించబడిన హెచ్చరిక స్థాయిని అనుసరించి సదరు డిపార్ట్‌మెంట్ ఎప్పటిలాగే, చట్టం అమలు లేదా వైద్య సహాయం అవసరమైన ఒక అత్యవసర పరిస్థితిని గురించి ఒక ఉద్యోగికి తెలిస్తే, వారు 911 కు కాల్ చేయాలి మరియు ఫ్లోర్ పర్యవేక్షకునికి తెలియజేయాలి.

**గుర్తుంచుకోండి, కార్యాలయంలోని పత్రాలన్నిటికన్నా వ్యక్తిగత భద్రత చాలా ముఖ్యమైనది.**

**మొదట ఏమి తీసుకోవాలి (తరలింపు విషయంలో).**

- ఒకవేళ అలా చేయడానికి సమయం ఉండి, అలా చేయడం వలన వ్యక్తిగత భద్రతకు హాని కలగనట్లయితే, సిబ్బంది కింది వస్తువులను ప్రాముఖ్యత ప్రకారం లిస్ట్ చేయబడినట్టు సేకరించవచ్చు లేదా భద్రపరచవచ్చు:
    1. బ్యాలెట్లు (ఓటు వేసినవి మొదట, మిగిలినవి తరువాత)
    2. నగదు మరియు చెక్కులు మరియు చిల్లర నగదు పెట్టె

**ముఖ్యమైన మరియు ఇతర రికార్డుల రక్షణ మరియు పునఃరుద్ధరణ (అత్యవసర సమయంలో)**

- దిగువ అంశాలు ముఖ్యమైన మరియు అవసరమైన రికార్డులుగా పరిగణించబడతాయి మరియు వీలైతే, అత్యవసర పరిస్థితి మరియు పరిధిని బట్టి భవనం నుండి తీసుకోబడతాయి.
    1. లెక్కించబడిన మరియు లెక్కించబడని బ్యాలెట్లు
    2. సర్వర్లు
    3. ఇతర ఎలక్ట్రానిక్ డేటా స్టోరేజ్
    4. ఓటర్ల జాబితా
    5. చిల్లర నగదు పెడ్డెలో ఉన్న నగదు మరియు చెక్కులు

---

[1] GC§ 8571

**కంప్యూటర్ భద్రత**

- డెస్క్ టాప్ కంప్యూటర్లను సురక్షితంగా మూసివేయడానికి సమయం లేకపోతే, సిబ్బంది Ctrl + Alt + Delete ఉపయోగించి తమ కంప్యూటర్‌ను లాక్ చేయాలి.

- దీనికి కారణం ఏమిటంటే, ఒక్కోసారి కనెక్షన్‌ను బ్రేక్ చేయడానికి మరియు దాన్ని పూర్తిగా మూసివేయడానికి సింపుల్‌గా పవర్ బటన్‌ను నొక్కడం సరిపోకపోవచ్చు.
- పవర్ లేనప్పుడు, కంప్యూటర్లను సరిగా నిర్వహించడానికి, టెక్నాలజీ సర్వీసెస్ & సొల్యూషన్స్ (TSS) విభాగం యొక్క సిబ్బంది ఇచ్చే సూచనల కోసం వేచి ఉండాలి.

**లెక్కించబడిన మరియు లెక్కించబడని బ్యాలెట్లు**

- సాధారణంగా, లెక్కించినా లెక్కించకపోయినా, బ్యాలెట్లు ఆయా ప్రాంతాలలో క్రమ పద్ధతిలో ఉంచబడతాయి; మరియు చివరి లెక్కల వరకు సురక్షితమైన బ్యాలెట్ గదిలో నిల్వ చేయబడతాయి. బ్యాలెట్లను లెక్కించిన తరువాత, అవి ప్రత్యేక సురక్షిత ప్రదేశంలో నిల్వ చేయబడతాయి. లెక్కించని బ్యాలెట్లు వాటి స్థితి ప్రకారం వర్గీకరించబడతాయి మరియు నిల్వ చేయబడతాయి:
    1. ఇప్పటికీ కవరులో ఉన్న, వర్గీకరించబడని మరియు సంతకం తనిఖీ చేయబడని బ్యాలెట్లు
    2. ఇప్పటికీ కవరులో ఉన్న, సంతకం తనిఖీ చేయబడిన బ్యాలెట్లు
    3. కవరు నుండి తీయబడిన బ్యాలెట్లు ఖచ్చితమైన వరుస సంఖ్య ఉన్న బాక్సులో ఉంచబడ్డాయి
- <u>గమనిక</u>: బ్యాలెట్లు తాత్కాలికంగా సంతకం తనిఖీ కోసం వర్క్ స్టేషన్ లేదా బ్యాలెట్ గదిలో ఉంచబడతాయి.
- భవనం నుండి బ్యాలెట్లను తొలగించవలసిన అత్యవసర పరిస్థితిలో సిబ్బంది, ఆ బాక్సులను లేదా డబ్బాలను క్యాప్ చేసి, వాటిని కొత్త ప్రదేశానికి తరలించాలి.
- బ్యాలెట్లను భవనం నుండి తరలించడానికి వీలు లేనట్లయితే, వాటిని సురక్షితమైన ఒక గదిలో ఉంచాలి.
- ఖాళీ మరియు జారీ చేయబడని బ్యాలెట్లను తొలగించడానికి సమయం లేకపోతే వాటిని వదిలివేయాలి. సమయం లేకపోతే, రిజిస్ట్రార్ ఆఫ్ ఓటర్స్ (ROV) లేదా వారు నియమించిన వ్యక్తి ఖాళీ, జారీచేయబడని బ్యాలెట్లను ఏమి చేయాలో సిబ్బందికి సలహా ఇస్తారు.

**ఓటర్ల సమాచార చరిత్ర నవీకరణ అంతరాయం లేదా కనెక్షన్ కోల్పోవడం**

- ఓట్ సెంటర్ నాయకుడు, ప్రధాన ROV కార్యాలయానికి తెలియజేస్తారు.
- ఒక నిర్దిష్ట ఓటు కేంద్రంలో 30 నిమిషాల కన్నా ఎక్కువ సమయం అంతరాయం కలిగినట్లయితే, ఆ ఓటర్లకు ఉన్న సమయాన్ని బట్టి, వారు మరొక ఓటు కేంద్రానికి పంపబడతారు లేదా వారికి తాత్కాలికంగా ఓటు వేసే అవకాశం ఇవ్వబడుతుంది.
- కౌంటీ వ్యాప్తంగా అంతరాయం ఏర్పడినపుడు, ఓటు కేంద్రం సిబ్బంది సరైన బ్యాలెట్ రకాన్ని లేదా ఓటరు నిర్ణయించగలిగితే, ఎలక్ట్రానిక్ ఓటింగ్ పరికరాల ద్వారా తాత్కాలిక బ్యాలెట్లను తాత్కాలిక కవర్లలో జారీ చేయవచ్చు.
- సిస్టమ్ బ్యాకప్ మరియు రన్ అయిన తర్వాత EIMSలో ఎంటర్ చెయ్యడానికి, ఓటర్ల యొక్క ముద్రిత సమాచారాన్ని జాగ్రత్తగా ఉంచండి.
- ఓటింగ్ సిస్టమ్స్ విభాగం వెంటనే విక్రేత(ల)ను సంప్రదించి వీలైనంత త్వరగా సమస్యను పరిష్కరిస్తుంది.

**విద్యుత్తు అంతరాయం**

- ఓట్ సెంటర్ నాయకుడు, ప్రధాన ROV కార్యాలయానికి తెలియజేస్తారు.
- ఒకవేళ విద్యుత్తు అంతరాయం 15 నిమిషాల కన్నా ఎక్కువ ఉన్నట్లయితే, ఓటర్లు మరొక ఓటు కేంద్రానికి పంపబడతారు.
- వెబ్‌సైట్, ఫోన్ సందేశం, వార్తలు, రేడియో, సోషల్ మీడియా మొదలైన వాటి ద్వారా ప్రజలకు తెలియజేయబడుతుంది.

**ప్రతికూల వాతావరణం**

- ఓట్ సెంటర్ నాయకుడు, ప్రధాన ROV కార్యాలయానికి తెలియజేస్తారు.
- వాతావరణం కారణంగా ఓటు కేంద్రం చేరుకోలేకపోయినా లేదా సురక్షితం కాకపోయినా, బ్యాకప్ ఓటు కేంద్రాన్ని సంప్రదించాలి మరియు ఓటు ఉపయోగం కోసం వెంటనే ఏర్పాటు చేయాలి.
- వెబ్‌సైట్, ఫోన్ సందేశం, వార్తలు, రేడియో, సోషల్ మీడియా మొదలైన వాటి ద్వారా ప్రజలకు తెలియజేయబడుతుంది.

**అగ్ని ప్రమాదం లేదా ఇతర విపత్తు**

- సిబ్బందిని మరియు ఓటర్లందరినీ మొదట సురక్షితంగా తరలించాలి.
- ఓట్ సెంటర్ నాయకుడు, ప్రధాన ROV కార్యాలయానికి తెలియజేస్తారు.

- సమయం అనుమతిస్తే, ఓట్ సెంటర్ సిబ్బంది ఈ కింది వాటిని వరుస క్రమంలో చేస్తారు:
    1. ఓటు చేసిన అన్ని బ్యాలెట్లను ఫెసిలిటీ నుండి తొలగించడం (మెయిల్- బ్యాలెట్ల-ద్వారా-ఓటు, పరికరం నుండి మెమరీ కార్డు, బ్లాక్ బ్యాలెట్ బాక్స్ నుండి పేపర్ బ్యాలెట్లు మరియు షరతులతో కూడిన ఓటరు రిజిస్ట్రేషన్ బాలెట్లు)
    2. ఎన్నికల సమాచార నిర్వహణ వ్యవస్థ (EIMS)ను యాక్సెస్ చేసే అన్ని కంప్యూటర్లను సురక్షితంగా మూసివేయడం
    3. అన్ని ఓటింగ్ పరికరాలను సురక్షితంగా మూసివేయడం
    4. వీలైతే ఏవైనా కంప్యూటర్లు/పరికరాలను తొలగించడం.
- ప్రధాన ROV కార్యాలయం వెబ్ సైట్, ఫోన్ రికార్డింగ్, వార్తలు, రేడియో, సోషల్ మీడియా మొదలైన వాటి ద్వారా ప్రజలకు ప్రకటిస్తుంది మరియు ప్రత్యామ్నాయ ఓటు కేంద్రాల గురించి ప్రజలకు తెలియజేస్తుంది.
- ఓటు కేంద్రం వీలైనంత త్వరగా ఏర్పాటు చేయబడుతుంది.

**ఓటింగ్ సామాగ్రి పనిచేయకపోవడం**

- ఓట్ సెంటర్ నాయకుడు సమస్యను పరిష్కరించే సమయంలో, ఓటర్లకు పేపర్ బ్యాలెట్లు జారీ చేయబడును.
- ఓట్ సెంటర్ మాన్యువల్‌లో ఇవ్వబడిన సమస్య పరిష్కార సూచనలను ఓట్ సెంటర్ నాయకుడు అనుసరించును.
- ఒకవేళ సమస్యను పరిష్కరించలేకపోతే, ఓట్ సెంటర్ నాయకుడు ROV కార్యాలయాన్ని సంప్రదించును.
- సాంకేతిక మద్దతును అందించడం లేదా పరికరాలను భర్తీ చేయడం వంటి తగిన చర్యలు ROV తీసుకుంటుంది.

**బ్యాలెట్ ఆన్ డిమాండ్ పరికరం పనిచేయడం ఆగిపోతుంది**

- ఓట్ సెంటర్ మాన్యువల్‌లో ఇవ్వబడిన సమస్య పరిష్కార సూచనలను ఓట్ సెంటర్ నాయకుడు అనుసరించును.
- ఒకవేళ సమస్యను పరిష్కరించలేకపోతే, ఓటింగ్ పరికరాల బ్యాకప్ సెట్ నుండి బ్యాలెట్ ఆన్ డిమాండ్ మెషీన్ పంపడంలో సమన్వయము చేయుటకు ఓటు కేంద్రం నాయకుడు, ROV కార్యాలయాన్ని సంప్రదించును .
- బ్యాలెట్ ఆన్ డిమాండ్ యంత్రాలు అప్పటికీ పనిచేయకపోతే, ఓటింగ్ కేంద్రాలలో బ్యాలెట్ మార్కింగ్ పరికరాలు ఉపయోగించబడతాయి.

- ఓటింగ్ కేంద్రంలో విద్యుత్తు అంతరాయం ఉంటే, ఓటింగ్ ప్రక్రియలో అంతరాయం ఏర్పడకుండా ఉండటానికి జెనరేటర్ ఉపయోగించబడుతుంది.
- జనరేటరును ఉపయోగించిన తర్వాత కూడా విద్యుత్తు అంతరాయం కొనసాగితే, ఓటర్లకు ముందే ముద్రించిన ఆకస్మిక బ్యాలెట్లు ఇవ్వబడతాయి.
- ముందే ముద్రించిన ఆకస్మిక బ్యాలెట్లు అయిపోతే, చివరిగా ఆకస్మిక బ్యాలెట్ ఆధారంగా చేతితో వ్రాసిన బ్యాలట్లను ROV అంగీకరిస్తుంది.

**ఇంటర్నెట్ కనెక్షన్ వైఫల్యం**

- ఓట్ సెంటర్ మాన్యువల్‌లో ఇవ్వబడిన సమస్య పరిష్కార సూచనలను ఓట్ సెంటర్ నాయకుడు అనుసరించును.
    - ఒకవేళ సమస్యను పరిష్కరించలేకపోతే, ఓట్ సెంటర్ నాయకుడు ROV కార్యాలయాన్ని సంప్రదించును.
    - కస్టమర్ మద్దతు కోసం కౌంటీ సమాచార సేవలను లేదా ఇంటర్నెట్ ప్రొవైడర్‌ను సంప్రదించడం వంటి తగిన చర్యలు ROV తీసుకుంటుంది.
- ఇంటర్నెట్ అంతరాయం 15 నిమిషాల కన్నా ఎక్కువ ఉంటే, ఓటు కేంద్రం సిబ్బంది తాత్కాలిక కవర్లలో, వీలైతే ఎలక్ట్రానిక్ ఓటింగ్ పరికరాల ద్వారా తాత్కాలిక బ్యాలెట్లను జారీ చేయవచ్చు.
- ఓటు కేంద్రం సిబ్బంది ఓటర్ల పేపర్ రికార్డులు మరియు సమాచారాన్ని, ఎన్నికల సిబ్బంది EIMSలో ఎంటర్ చేయుటకు వీలుగా ప్రధాన ROV కార్యాలయంలో ఉంచుతారు.
- ఇంటర్నెట్ అంతరాయం ఒక గంట కన్నా ఎక్కువ కాలం ఉంటే , లేదా ఉన్న ఓటర్లకు ఉన్న సమయాన్ని బట్టి వారు మరొక ఓటు కేంద్రానికి పంపబడతారు. ROV వెబ్ సైట్, ఫోన్ సందేశం, వార్తలు, రేడియో, సోషల్ మిడియా మొదలైన వాటి ద్వారా ప్రజలకు తెలియజేయబడుతుంది.

**ఉపయోగించలేని ఓటు కేంద్రం**

- ఏ కారణం చేతనైనా ఓటు కేంద్రం ఉపయోగంలో లేకపోతే, ఓటు కేంద్రం నాయకుడు, ప్రధాన ROV కార్యాలయానికి తెలియజేయును.
- బ్యాకప్ ఓటు కేంద్రాల జాబితాను ప్రధాన ROV కార్యాలయం మెయిన్‌టైన్ చేస్తుంది.
- కొత్త ఓటు కేంద్రాన్ని తరలించడానికి మరియు ఏర్పాటు చేయడానికి ఓటు లాజిస్టిక్స్ సిబ్బంది ఓటు కేంద్రం సిబ్బందికి సహాయం చేస్తారు.
- ROV వెబ్ సైట్, ఫోన్ సందేశం, వార్తలు, రేడియో, సోషల్ మీడియా మొదలైన వాటి ద్వారా ప్రజలకు తెలియజేయబడుతుంది.

**బ్యాకప్ ఓటు కేంద్రాలు**

- భర్తీ ఓటు కేంద్రాన్ని ఎన్నికల రోజు కూడా ROV ఆలస్యంగా నియమించవచ్చు.
- కొత్త ఓటు కేంద్రం అసలు ఓటు కేంద్రానికి వీలైనంత దగ్గరగా ఉండాలి మరియు ఓటర్లను కొత్త ప్రదేశానికి నిర్దేశించే అసలు సైట్ వద్ద నోటీసును పోస్ట్ చేయాలి.

**హెచ్చించిన భద్రత (హెచ్చరిక స్థాయి#1)**

ROV లేదా చట్టం అమలుచే నియమించబడిన **భద్రతా** చర్యలను పెంచిన సందర్భంలో, ROV సముచితమైనప్పుడు, అత్యవసర సేవల డైరెక్టర్ యొక్క అనుమతి కోసం అభ్యర్థించవచ్చు:

- ఓటర్లు ఓటు వేయడానికి భవనంలోకి ప్రవేశించవచ్చు మరియు నిష్క్రమించవచ్చు;
- సిబ్బంది లెక్కింపు కొనసాగించవచ్చు; లేదా
- సాధారణ పనులు నిర్వహించడానికి ప్రజలు ప్రవేశించవచ్చు.

**పబ్లిక్ మరియు సిబ్బంది తరలింపు (హెచ్చరిక స్థాయి#2)**

పైన చర్చించిన ప్రామాణిక మరియు పెరిగిన భద్రతా చర్యలకు అదనంగా తరలింపు కోసం నియమించబడిన సిబ్బంది ఈ క్రింది చర్యలను అమలు చేయవచ్చు;

- అలారం ధ్వనిస్తే సమీప నిష్క్రమణ ద్వారా ప్రశాంతంగా వెంటనే ఖాళీ చేయమని ప్రజలకు తెలియబేయండి.
- వికలాంగులు లేదా ఖాళీ చేయడంలో సహాయం అవసరమైన వారితో సహా ప్రజలందరికీ సహాయం చేయండి.
- తలుపులు లాక్ చేయండి మరియు ముఖ్యమైన రికార్డులు మరియు బ్యాలెట్లను భద్రపరచండి.
- నియమించబడిన సమావేశ స్థలానికి వెళ్ళి సమావేశమై ఉండండి.
- ROV ప్రత్యామ్నాయ స్థలాన్ని ఆమోదిస్తుంది.
- వాయిస్ మెయిల్‌లో మరియు భవనంపై అత్యవసర సందేశాలను పోస్ట్ చేయండి.
- వీలైతే, డిపార్ట్‌మెంట్ ఫోన్ లైన్లను ప్రత్యామ్నాయ స్థలానికి పంపించండి.
- భవనం యొక్క స్థితి గురించి, భవనంలో కాకుండా సెల్ ఫోన్ ద్వారా, సిబ్బందికి తెలియజేయండి.
- ముందుగా నియమించబడిన ఉద్యోగులు ప్రతి అంతస్తును తనిఖీ చేసి, నిష్క్రమించిన తర్వాత తలుపులు మూసివేయాలి.

**ఎన్నికల రోజున తరలింపు**

ఎన్నికల రోజున శాఖను తరలించిన సందర్భంలో, పైన పేర్కొన్న వాటికి అదనంగా, ఈ కింది చర్యలు తీసుకోవాలి:

- బ్యాలెట్ ప్రక్రియను వెంటనే నిలిపివేసి, బ్యాలెట్లు మరియు పట్టిక పరికరాలను భద్రపరచి, బ్యాలెట్ గది మరియు కౌంటింగ్ గది తలుపులను లాక్ చేయడం. కమబద్ధీకరించబడి, లెక్కింపబడని బ్యాలెట్లు అప్పటికే సురక్షిత గదిలో భద్రం చేయడం.
- సంతకం తనిఖీ చేయు నిమిత్తం, బ్యాలెట్లు సురక్షిత బ్యాలెట్ గదిలోని వర్క్ స్టేషన్ల వద్ద ఉంచడం.
- అప్పుడే స్వీకరించబడి, ఇంకా కమబద్ధీకరించబడని మరియు పంపిణీ చేయబడని బ్యాలెట్లను, సురక్షితమైన బ్యాలెట్ గదిలో నిల్వ చేయడం.
- ఓటింగ్ జరిగే ప్రత్యామ్నాయ స్థలం యొక్క సమాచారాన్ని, అత్యవసర పరిస్థితులకు తగిన విధంగా ఎవరైనా ఓటర్లు ఉంటే వారికి తెలియజేయడం.
- కౌంటీ అంతటా ప్రత్యామ్నాయ డ్రాప్-ఆఫ్ స్థానాలు అందుబాటులో ఉన్న భవనంపై పోస్ట్ చేయడం.

**ఒకటి లేదా అంతకంటే ఎక్కువ ఓటు కేంద్రాలను ప్రభావితం చేసే అత్యవసర పరిస్థితులు**

ఒకటి లేదా అంతకంకే ఎక్కువ ఓటు కేంద్రాలను ప్రభావితం చేసే అత్యవసర పరిస్థితులలో, ఓటు కేంద్రాల పునఃస్థాపన మరియు/లేదా ఏకీకరణ అవసరం కావచ్చు. అటువంటి పరిస్థితులలో, కింది విధానాలను ఎన్నికల అధికారులు గమనించాలి.

- పునరావాస ఓటర్లకు వారి కొత్త స్థలాలు మరియు బ్యాలెట్ డ్రాప్ -ఆఫ్ బాక్సులకు మార్గం నిర్దేశించే విధంగా సలహాలనిచ్చే సంకేతాలను పోస్ట్ చేయడం.
- ఓటు వేసిన అన్ని బ్యాలెట్లను సేకరించి, వీలైతే వాటిని సెల్ఫ్-సీలింగ్ కవర్లలో భద్రపరచడం.
- బ్యాలెట్ బాక్స్, ఓటు వేయని బ్యాలెట్లు మరియు ఓటర్ల జాబితాను సేకరించి వాటిని కొత్త ప్రదేశానికి రవాణా చేయండి.
- కనీసం ఇద్దరు ఎన్నికల అధికారులు, లేదా ఇన్స్ట్రక్టర్లు ప్రతి ఓటు కేంద్రం నుండి అన్ని సమయాల్లో బ్యాలెట్లతోనే ఉండాలి మరియు బ్యాలెట్లు సురక్షితంగా కొత్త ఓటు కేంద్ర స్థానాలకు బదిలీ చేయబడే వరకు వాటిని పర్యవేక్షిస్తూ ఉండాలి.
- వీలైతే, అవసరమైన ఏదైనా కొత్త ముద్రలను విభాగం పంపిణీ చేసేలా చూడాలి.

**ఫీల్డ్‌లోని సేకరణ మార్గాలు లేదా సిబ్బందిని ప్రభావితం చేసే అత్యవసర పరిస్టితులు**

ఫీల్డ్‌లోని సేకరణ మార్గాలు లేదా సిబ్బందిని ప్రభావితం చేసే అత్యవసర పరిస్థితుల్లో, ప్రాంతీయ స్థితి కలిగిన రంగంలో ఉన్న డిపార్ట్‌మెంట్ సిబ్బంది, ఎన్నికల అధికారులకు తెలియజేయాలి.

**డెలిగేషన్ అఫ్ అథారిటీ**

అత్యవసర పరిస్థితి సందర్భంలో, డిపార్ట్‌మెంటల్ ఆపరేషనకు సంబంధించి ROV అన్ని నిర్ణయాలు తీసుకుంటుంది నిర్ణయాలు తీసుకోవడానికి ROV అందుబాటులో లేనప్పుడు, పూర్తి అధికారం అసిస్టెంట్

ROV(ల)కు బదిలీ అవుతుంది. నిర్ణయాలు తీసుకోవడానికి రెండూ అందుబాటులో లేనప్పుడు, అధికారం అందుబాటులో ఉన్న సీనియర్ సిబ్బందికి బదిలీ చేయబడుతుంది.

సురక్షితమైన స్థలంలో ఉన్నప్పుడు, నష్టం అంచనా వేయడానికి ROV మరియు అతని/ఆమె తరుపు సిబ్బంది, వీలైతే సిస్టమ్ పునఃరుదరణను ప్రారంభించడానికి మరియు అత్యవసర స్వభావం ఆధారంగా కార్యకలాపాలు ఎలా కొనసాగించాలో నిర్ణయించడానికి సమావేశమవుతారు. ఈ సమావేశం యుక్క ఫలితం సెల్ ఫోన్ మరియు ఇంటి నంబర్ల ద్వారా సిబ్బందికి తెలియజేయబడుతుంది.

**అత్యవసర సమయంలో మరియు తరువాత జరిగే కమ్యూనికేషన్**

సాధారణంగా, డిపార్ట్‌మెంట్ నాయకుడు, తరలింపు ప్రారంభానికి సంబంధించి ఒక (పకటన చేస్తారు. ప్రశాంతమైన, క్రమమైన పద్ధతిలో ఉపయోగించాల్సిన నిష్క్రమణను మరియు పాటించాల్సిన తరలింపు విధానాలను గురించిన విషయాలన్నీ కార్యాలయ సిబ్బందికి మరియు ప్రజలందరికీ సూచించబడును.

అత్యవసర సమయంలో లేదా తరువాత ఉద్యోగులతో కమ్యూనికేట్ చేయడానికి విభాగం ఈ కింది పద్ధతులను ఉపయోగిస్తుంది:

- సెల్ ఫోన్స్
- డిపార్ట్‌మెంటు వాయిస్ మెయిల్
- టెక్స్ట మెసేజింగ్
- ఇంటి ఫోన్లు

భద్రతా అధికారులు భవనాన్ని శుభ్రపరచి తరువాత తరలింపు స్థలంలో హాజరు తీసుకుంటారు. ఉద్యోగులందరికీ ఖాతా ఇవ్వబడిన తర్వాత, సైట్‌లోని ఏదైనా అధికారులకు తెలియజేయబడుతుంది. ఏదేమైనా, హాజరు తీసుకొనే సమయంలో జట్టు సభ్యుడు లేని పక్షంలో అధికారులకు వెంటనే తెలియజేయబడుతుంది భద్రతా సమన్వయకర్త లేదా యాజమాన్యం, రీఎంట్రీ మరియు అవకాశం గురించి సిబ్బందికి తెలియజేస్తారు.

**ముందుగా రికార్డ్ చేసిన సందేశం**

అత్యవసర సందేశ విషయాలు అత్యవసర స్వభావంపై ఆధారపడి ఉంటాయి.

ఎన్నికల రోజున అత్యవసర పరిస్థితి జరిగితే కొత్త ఓటింగ్ సైట్‌ల గురించి ప్రజలకు తెలియజేయడానికి వీలుగా సందేశాలు తాజాగా ఉండేలా చూడటానికి అడ్మినిస్ట్రేటివ్ సర్వీసెస్ మేనేజర్ బాధ్యులు.

**కొత్త ఉద్యోగి ఓరియెంటేషన్**

కొత్త ఉద్యోగులకు ఈ పాలసీలోని విషయాలు వారి పర్యవేక్షకుని ద్వారా తెలియజేయబడతాయి. సిబ్బంది అంతా, తరలింపు మార్గాలు మరియు సమావేశ స్థలాల అవగాహనను కలిగి ఉండాలి.

**డిపార్టుమెంట్ సిబ్బందికి శిక్షణా వ్యూహం**

ప్రాథమిక భద్రత మరియు అత్యవసర సమాచారంతో కూడిన ఈ ప్రణాళిక యొక్క కాపీని కలిగి ఉన్న ఒక బైండర్‌ను ఈ విభాగం నిర్వహిస్తుంది.

ప్రతి ఎన్నికకు ముందు ఈ గైడ్ సమీక్షించబడుతుంది మరియు నవికరించబడుతుంది. ఎన్నికల రోజుకు 120 రోజుల ముందుగా చివరి గైడ్ పూర్తి చేయాలి.